నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
వరంగల్ హనుమకొండ
మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు PAGES : 16



హనుమకొండ : బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

# అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా

## ఎన్నికల ప్రచారంలో ప్రధాన నినాదం ఇదే..



తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అస్త్రాలుగా ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు ప్రతి గడపకూ మ్యానిఫెస్టోను చేరుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. 2014కు ముందు, ఆ తర్వాత రాష్ట్రంలో జరిగిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. అలాగే ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందిన అన్ని వర్గాల వారు బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారు. కారు గుర్తుకే ఓటు వేస్తామని, అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేస్తున్నారు. దీంతో ప్రతిపక్ష నాయకుల్లో అయోమయం నెలకొన్నది. ప్రచార అంశాలు లేక, ఏం చెప్పి ఓట్లు అడగాలో తెలియక రాష్ట్ర సర్కారు, బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ ప్రచారం కానిస్తున్నారు. అయితే ఈ విమర్శలపై ప్రజల నుంచి ఏ స్పందనా రాకపోవడంతో ఆ పార్టీల కార్యకర్తలు నైరాశ్యంలో పడ్డారు.

- వరంగల్, నవంబర్ 6(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- ప్రగతిపై ప్రజలకు వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు..
- ప్రజల ఆదరణతో అభ్యర్థుల దూకుడు
- అయోమయంలో ప్రతిపక్షాలు
- ప్రచార అంశాలు లేక ఇబ్బందులు
- ఏం చెప్పి ఓట్లు అడగాలో తెలియక బేజారు
- ఆ పార్టీల అభ్యర్థులు, కార్యకర్తల్లో నైరాశ్యం

2లో

## గుడిసె వాసులను ఆదుకున్నది బీఆర్ఎస్సే

- గత ప్రభుత్వాలు వారిని ఓటు బ్యాంకుగానే చూశాయి
- పట్టాలు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- 50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేశాం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- బాలసముద్రంలో గుడిసె వాసులతో ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

6



గీసుగొండ : ఆరెపల్లిలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ

## కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ కష్టాలే..

- వారెంటీ లేని గ్యారెంటీలు మనకొద్దు
- పరకాలను అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి
- కాంగ్రెస్, బీజేపీని నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్ పార్టీతోనే సమగ్రాభివృద్ధి : ఎమ్మెల్యే చల్లా
- సంగెం, గీసుగొండ మండలాల్లో ఎన్నికల ప్రచారం

16



పాలకుర్తిలో నామినేషన్ దాఖలు చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- కాంగ్రెస్, బీజేపీ నేతల మాయమాటలు నమ్మకండి
- సీఎం కేసీఆర్ దీవెనలతో ఘన విజయం సాధిస్తా
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పాలకుర్తిలో ఆర్వోకు నామినేషన్ అందజేత

16

## మళ్లీ గెలిపించండి..

### రెండింతలు అభివృద్ధి చేస్తా..



ఖానాపురం : పూలు చల్లుతూ ఎమ్మెల్యే పెద్దిని స్వాగతిస్తున్న కొత్తూరు సర్పంచ్ రమ

- నేను సిరిమంతుడిని కాదు.. పనిమంతుడిని
- కాంగ్రెస్ గెలిస్తే కమీషన్ల పాలనే..
- మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ
- 'పాకాల' కృతజ్ఞతా ఓటు వేయాలి : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- ఖానాపురం మండలంలో ఎన్నికల ప్రచారం

3



బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

## 'తూర్పు' అభివృద్ధే లక్ష్యం

- ప్రతి డివిజన్‌లో మౌలిక వసతులు కల్పిస్తున్నా
- రూ. 77 కోట్లతో వరద కాల్వల నిర్మాణం
- ముంపు కాలనీల్లో మెరుగైన సౌకర్యాలు
- మైనార్టీల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే నన్నపునేని
- పలు పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

11